# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :144 | గురువారం 24 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-





## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం



కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు. కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు. అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, అందుబాటులో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంతాపం గా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం కశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పౌరులను సేఫ్‌గా తీసుకురావడంపై అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది.

# వెంటాడి వేటాడుతాం..

## పాక్‌కు మోదీ మాస్ వార్నింగ్

ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని.. ఎక్కడ దాగున్నా కనిపెడతాం.. భూమి అంచుల వరకు వెంబడిస్తాం.. వెతికి మరీ.. వారికి ఊహకు అందని శిక్ష విధిస్తాం.. అంటూ కశ్మీర్ నరమేధ ముష్కరులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ప్రధాని మోదీ. 140 కోట్ల మంది భారతీయుల సంకల్ప శక్తి.. ఉగ్రవాద నాయకుల వెన్నెముకను విరిచేస్తుందంటూ.. టెర్రరిస్టులు వెన్నులో వణుకు పుట్టించేలా మాట్లాడారు మోదీ.

### పాక్‌కు డైరెక్ట్ వార్నింగ్

పహల్గాంలో 26 మంది పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులపై యావత్ దేశం రగిలిపోతోంది. వారిని కఠినంగా శిక్షించాలని.. వారి వెనుక ఉన్న పాకిస్తాన్ పని పట్టాలని కోరుతోంది. రెండు రోజులుగా స్ట్రాటజిక్ మీటింగ్స్‌తో బిజీగా ఉన్నారు ప్రధాని మోదీ. పాక్‌తో సింధూ జలాల ఒప్పందం రద్దు చేశారు. పాకిస్తాన్ పౌరులంతా వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఇలా విధాన పరమైన కౌంటర్ అటాక్స్ తర్వాత.. తాజాగా బీహార్ గడ్డ మీది నుంచి డైరెక్ట్‌గా ఉగ్రవాదులకు, పరోక్షంగా పాకిస్తాన్‌ను గట్టి హెచ్చరికలు చేశారు మోదీ. ఆగ్రహంతో, ఆవేశంలో ఊగిపోతూ.. టెర్రరిస్టులు ఏ మూలన దాగున్నా వెంటాడి వేటాడుతామని ఛాలెంజ్ చేశారు. ప్రతీ ఉగ్రవాదిని గుర్తించి.. ట్రాక్ చేసి.. శిక్షిస్తామని భారతీయులందరికీ హామీ ఇచ్చారు మోదీ.

2 లో



### పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి: కేంద్రం ఆదేశం

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి.. కేంద్రం ప్రతిదాడిని ప్రారంభించింది. భారత్‌లో ఉంటున్న పాక్ పౌరులకు తక్షణమే వీసా సేవలు నిలిపివేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 27 నుంచి పాక్ పౌరులకు భారత్ జారీ చేసిన వీసాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పహల్‌గామ్ ఉగ్రవాద దాడి దృష్ట్యా బుధవారం జరిగిన సిసిఎస్ భేటీలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ చర్యలు చేపట్టింది. పాక్ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఈ నెల 29 వరకే చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. భారత్‌లో ఉన్న పాక్ పౌరులు, వీసాల గడువు ముగిసేలోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. పాక్ పర్యటనకు దూరంగా ఉండాలని భారత పౌరులకు కేంద్రం సూచించింది. పాక్‌లో ఉన్న భారత పౌరులు కూడా త్వరగా స్వదేశానికి తిరిగి రావాలని పేర్కొంది.

## ఆ మూడు విషయాల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్ రావు



2 లో

*వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పాటైన తెలంగాణ విజన్ ఈ ప్రభుత్వానికి ఎక్కడ ఉందని నిలదీశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కాపాడుకోవడం, ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బంకచర్ల ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.*

# కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం అస్తవ్యస్తం

## కేటీఆర్



2 లో

తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ తన పదేళ్ల పాలనలో గ్రామస్వరాజ్యం సాధనలో మహాత్మా గాంధీ కలలను నిజం చేశారని, కేటీఆర్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తు చేస్తూ తన ట్విట్టర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.

ఆ పోస్టులో, "పదేళ్ల పాలనలో కేసీఆర్ చేసిన ప్రకటనలు, ఉద్యమ నినాదాలను నిజం చేసేవి. జాతిపిత మహాత్మాగాంధీ కలలను కూడా తెలంగాణ రాష్ట్రంలో సాకారం చేయడం గొప్ప విజయంగా భావించవచ్చు. ఇవాళ జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా, దేశం మొత్తానికి ప్రేరణగా నిలిచిన మహాత్మా గాంధీ ఆశయాలను బీఆర్ఎస్ ప్రభుత్వం 'పల్లెప్రగతి' పేరుతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. ఈ సమయంలో, రాష్ట్రం పల్లె ప్రగతిలో చేసిన మహత్తర మార్పులను గుర్తించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు.

కేటీఆర్ వర్ణించడంతో, "సమైక్య పాలనలో పల్లెలకు జరిగిన పర్యవేక్షణలలో, పల్లె ప్రగతి సాధించడం అనేది ఒక అపూర్వమైన కార్యం. రాష్ట్రంలో, ప్రతి పల్లెలో సౌకర్యాలు, మంచినీరు, బేసిక్ అవశ్యకతలు అందించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాన్ని సుస్పష్టం చేస్తూ, 'పల్లెప్రగతి'ను అమలు చేసింది" అని వివరించారు.

## ఎన్డీయేకి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు : అద్దంకి దయాకర్



2 లో

ఎన్డీయే కూటమికి దగ్గరయ్యేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఆసక్తికర కామెంట్స్ చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. చంద్రబాబు మేము వేరువేరు కాదని కేటీఆర్ అంటున్నాడు. చంద్రబాబుకి కేటీఆర్ వల వేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. చంద్రబాబుకి కేటీఆర్ వల వేస్తున్నారు.

## కేసీఆర్ సభ విజయవంతం అవుతుంది : దానం నాగేందర్



2 లో

## మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్స్.. మెట్రోరైలు ఎండీకి హైకోర్టు నోటీసులు

- మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్
- పిల్ దాఖలు చేసిన అడ్వకేట్ నాగూర్ బాబు
- పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోంర్టు
- మెట్రో ఎండీకి నోటీసులు జారీ



2 లో

## కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు మీ మోసం ఏంటో తెలిసిపోయింది

### –ఎమ్మెల్సీ కవిత




2 లో

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత, ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా, కవిత తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడుతూ, 2001లో కేసీఆర్ ప్రారంభించిన తెలంగాణ ప్రజాపార్టీ (తెరాస) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, "టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చింది" అని పేర్కొన్నారు.

## నేటిమాట

"మనసు శుద్ధిగా ఉండే వారికి మాత్రమే నిజమైన విప్లవం సాధ్యపడుతుంది."



-చె గువేరా

# కర్రెగుట్టల్లో కాల్పుల మోత..

## సరిహద్దులన్నీ మూసేసి..బాంబుల వర్షం



గత మూడు రోజులుగా సంచలనం రేపుతున్న ఆపరేషన్ కర్రెగుట్టలు మొదలైంది. ఈ ఉదయం నుంచి గుట్టల్లో బాంబుల మోత మోగుతోంది. కర్రె గుటల్లో మావోయిస్టుల కోసం పోలీసుల కూంబింగ్ కొనసాగుతున్నది. హిడ్మా దళం ఆచూకీ కనిపెట్టేందుకు 12 వేల మందితో కూడిన భద్రతా బలగాలు అడవులను జల్లెడపడుతున్నాయి. తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దులోని ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లోని కర్రె గుటల్లో రెండ్రోజులుగా మావోయిస్టుల కోసం గాలిస్తున్నాయి.

అడుగడుగునా పోలీసుల దిగ్బంధం, రహదారుల మూసివేత కారణంగా సామన్యులెవరూ కర్రెగుట్టల వైపు వెళ్లడానికి సాహసించడం లేదు. గుట్టలు. బాంబుల మోతతో దద్దరిల్లుతుండడాన్ని స్థానికులు నిర్ధారించారు. అయితే.. భీమారంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు బేస్ నుంచి ముందుకు వెళ్లడానికి వీల్లేదని గ్రామస్థులను నిలిపివేశారు.

## మావోయిస్టులకు షాక్...

### 13 మంది లొంగుబాటు

సమసమాజ నిర్మాణమే ధ్యేయమనే లక్ష్యంతో ఆయుధాలు పట్టి అడవుల్లో పోరాడుతున్న మావోయిస్టులకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకవైపు వరుస ఎన్‌కౌంటర్లతో పలువురు మావోలు మృత్యువాత పడుతుంటే మరోవైపు వరుస లొంగుబాట్లతో పార్టీ తీవ్రంగా నష్టపోతుంది. తాజాగా వరంగల్ పోలీసుల ఎదుట 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వరంగల్ మల్టీజోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు.



2 లో

లొంగిపోయిన వారిలో ఆరుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు.

## రియల్ టైమ్ సేవలకు టెక్నాలజీ సహాయం కీలకం

### : సీఎం చంద్రబాబు



2 లో

ప్రభుత్వ సేవల డిజిటలైజేషన్, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్" వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఆయన, పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమర్థంగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## వెంటాడి వేటాడుతాం.. పాక్‌కు మోదీ మాస్ వార్నింగ్

ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని.. ఎక్కడ దాగున్నా కనిపెడతాం.. భూమి అంచుల వరకు వెంబడిస్తాం.. వెతికి మరీ.. వారికి ఊహకు అందని శిక్ష విధిస్తాం.. అంటూ కశ్మీర్ నరమేధ ముష్కరులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ప్రధాని మోదీ. 140 కోట్ల మంది భారతీయుల సంకల్ప శక్తి.. ఉగ్రవాద నాయకుల వెన్నెముకను విరిచేస్తుందంటూ.. టెర్రరిస్టులు వెన్నులో వణుకు పుట్టించేలా మాట్లాడారు మోదీ.

పాక్‌కు డైరెక్ట్ వార్నింగ్

పహల్గాంలో 26 మంది పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులపై యావత్ దేశం రగిలిపోతోంది. వారిని కఠినంగా శిక్షించాలని.. వారి వెనుక ఉన్న పాకిస్తాన్ పని పట్టాలని కోరుతోంది. రెండు రోజులుగా స్ట్రాటజిక్ మీటింగ్స్‌తో బిజీగా ఉన్నారు ప్రధాని మోదీ. పాక్‌తో సింధూ జలాల ఒప్పందం రద్దు చేశారు. పాకిస్తాన్ పౌరులంతా వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఇలా విధాన పరమైన కౌంటర్ అటాక్స్ తర్వాత.. తాజాగా బీహార్ గడ్డ మీది నుంచి డైరెక్ట్‌గా ఉగ్రవాదులకు, పరోక్షంగా పాకిస్తాన్‌ను గట్టి హెచ్చరికలు చేశారు మోదీ. ఆగ్రహంతో, ఆవేశంలో ఊగిపోతూ.. టెర్రరిస్టులు ఏ మూలన దాగున్నా వెంటాడి వేటాడుతామని ఛాలెంజ్ చేశారు. ప్రతీ ఉగ్రవాదిని గుర్తించి.. ట్రాక్ చేసి.. శిక్షిస్తామని భారతీయులందరికీ హామీ ఇచ్చారు మోదీ.

బాధితులకు మోదీ భరోసా

ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు యావత్ భారతదేశం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి చికిత్స అందించడానికి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తోందని చెప్పారు. బీహార్ పర్యటనలో ఉన్న ప్రధాని.. పహల్గామ్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ర్యాలీలో పాల్గొన్నారు. 2 నిమిషాలు మౌనం పాటించారు.

సర్జికల్ స్ట్రైక్స్ 2 కు హింట్ ఇచ్చారా?

ఉగ్రవాదానికి ఆశ్రయమిస్తున్న భూమిని ఊడ్చేస్తాం అంటూ.. పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ డైరెక్ట్‌గా వార్నింగ్ ఇచ్చినట్టేనని అంటున్నారు. అంటే, సర్జికల్ స్ట్రైక్‌ను మించిన యాక్షన్ ఏదో త్వరలో జరగబోతోందంటూ హింట్ ఇచ్చారని విశ్లేషిస్తున్నారు. ఉగ్రవాదుల్ని చంపేస్తామని అనడం కామనే కానీ.. ముష్కరుల మూలాల్ని నాశనం చేస్తామని చెప్పడం వెనుక పక్కా వ్యూహం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే సింధు నదీ జలాల ఒప్పందం రద్దు చేయడంతో.. భవిష్యత్తులో పాకిస్తాన్ ఎడారిలా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఆలోగా పీవోకేపై దాడి చేయడం లాంటి యాక్షన్ ప్లాన్ ఏదైనా అమలు చేస్తారా? అని ఎదురుచూస్తున్నారు భారతీయులంతా. మోదీ మాటలు అలానే అనిపిస్తున్నాయని అంటున్నారు.

## కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం అస్తవ్యస్తం: కేటీఆర్

తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ తన పదేళ్ల పాలనలో గ్రామస్వరాజ్యం సాధనలో మహాత్మా గాంధీ కలలను నిజం చేశారని, కేటీఆర్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తు చేస్తూ తన ట్విట్టర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.

ఆ పోస్టులో, "పదేళ్ల పాలనలో కేసీఆర్ చేసిన ప్రకటనలు, ఉద్యమ నినాదాలను నిజం చేసేవి. జాతిపిత మహాత్మాగాంధీ కలలను కూడా తెలంగాణ రాష్ట్రంలో సాకారం చేయడం గొప్ప విజయంగా భావించవచ్చు. ఇవాళ జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా, దేశం మొత్తానికి ప్రేరణగా నిలిచిన మహాత్మా గాంధీ ఆశయాలను బీఆర్ఎస్ ప్రభుత్వం 'పల్లెప్రగతి' పేరుతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. ఈ సమయంలో, రాష్ట్రం పల్లె ప్రగతిలో చేసిన మహత్తర మార్పులను గుర్తించాల్సిన అవసరం ఉంద" అని పేర్కొన్నారు.

కేటీఆర్ వర్ణించడంతో, "సమైక్య పాలనలో పల్లెలకు జరిగిన పర్యవేక్షణలలో, పల్లె ప్రగతి సాధించడం అనేది ఒక అపూర్వమైన కార్యం. రాష్ట్రంలో, ప్రతి పల్లెలో సౌకర్యాలు, మంచినీరు, బేసిక్ అవశ్యకతలు అందించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాన్ని సుస్పష్టం చేస్తూ, 'పల్లెప్రగతి'ను అమలు చేసింది" అని వివరించారు.

అలాగే, కాంగ్రెస్ పాలనను విమర్శిస్తూ, "ప్రస్తుత తెలంగాణలో గ్రామాల పరిస్థితి విషమమైంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా విఫలమైంది. గ్రామాలకు మెరుగైన వసతులు, మంచినీరు, అభివృద్ధి చర్యలు లేకుండా, నేటి కాంగ్రెస్ పాలన గ్రామస్థాయి సమస్యలను మరింత తీవ్రమైనవిగా మార్చింది" అని కేటీఆర్ అన్నారు.

అతడు తాజాగా చెప్పినట్లు, "ఈ పాలనలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదు, ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. ప్రజలు ఈ దుస్థితిని గమనించి, కాంగ్రెస్ పాలనలో జరిగిన అన్యాయాన్ని ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటారు" అని హెచ్చరించారు.


## మావోయిస్టులకు షాక్...13 మంది లొంగుబాటు

**మొదటి పేజీ తరువాయి** లొంగిపోయిన మావోయిస్టులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో మీడియా ముందు ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మావోయిస్టులకు రివార్డులు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టులు ఛత్తీస్ గఢ్ బీజాపూర్ ప్రాంతం గుత్తికోయ కమ్యూనిటికి చెందిన వారని తెలిపారు. తెలంగాణ పోలీసులు కల్పించిన అవహాగాహనతో వీరంతా తెలంగాణ పోలీసులకు లొంగిపోయినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో 250 మంది మావోయిస్టులు లొంగిపోతే వారిలో 90 శాతం మంది ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారని చెప్పారు. వారందరూ ఇక మీదట మావోయిస్టులకు సహకరించమని తేల్చి చెప్పారన్నారు. వారికి అందజేసిన రివార్డులతో స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

ఇక ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో జరుగుతున్న కూంబింగ్ లో తెలంగాణ పోలీసుల ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కూంబింగ్ ఛత్తీస్ గఢ్, కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ అన్నారు. ఈ విషయంలో మాకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదన్నారు. తెలంగాణ పోలీసులు, గ్రేహౌండ్స్ ప్రమేయం లేదన్నారు. కర్రెగుట్ట ఘటనలో మావోయిస్టులు ఎవరు ఉన్నారు? ఎంతమంది ఉన్నారు అనే విషయంలో స్పష్టత లేదని తేల్చి చెప్పారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. హైకోర్టులో విచారణ వాయిదా



కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ , తెలంగాణ సర్కార్ కు మధ్య వివాదం తారా స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవలే కంచ గచ్చిబౌలి భూములను టీజీఐఐసీకి కేటాయింపు, టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అదేవిధంగా ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కోరుతూ.. వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు మరో ముగ్గురు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కేసు సుప్రీం కోర్టులో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయా పిటిషన్లపై విచారణను వేసవి సెలవుల తర్వాత వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి పేర్కొన్నారు.

## కర్రెగుట్టల్లో కాల్పుల మోత.. సరిహద్దులన్నీ మూసేసి..బాంబుల వర్షం

**మొదటి పేజీ తరువాయి** మావోయిస్టులు సేఫ్ జోన్‌గా ఏర్పరచుకున్న స్థావరాల వద్దకు పోలీస్ బలగాలు చేరు కున్నట్టు తెలుస్తున్నది. ఈ బలగాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర సరుకులను హెలికాప్టర్‌లో సరఫరా చేస్తున్నారు. బుధవారం ఉదయం వెంకటాపురం మండల కేంద్రంలో రెండు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యాయి. ఆ హెలికాప్టర్ల నుంచి వాటర్ బాటిల్స్, కొన్ని బాక్సులు గుట్టల వద్దకు తీసుకుపోయినట్టు స్థానికులు చెబుతున్నారు.

అడవుల్లోకి రావొద్దని ప్రజలకు హెచ్చరిక..

అడవుల్లోకి రావొద్దని సమీప గ్రామాల ప్రజలకు రెండ్రోజుల క్రితమే పోలీసులు హెచ్చరికలు జారీ చేసినట్టు తెలుస్తున్నది. విధుల్లో భాగంగా గుట్టల వద్దకు వెళ్లవద్దని ఉన్నతాధికారులు తెలిపినట్టు అటవీ శాఖ సిబ్బంది కూడా చెబుతున్నారు. రెండ్రోజులుగా గుట్టల్లో ఎన్‌కౌంటర్ జరుగుతున్నట్టు స్థానిక గిరిజనులు చెబుతున్నారు. అడవిలో కాల్పులు జరిగినట్టు, భారీగా శబ్దాలు వస్తున్నట్టు సమీప గ్రామాల్లోని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే అసలు గుట్టల్లో ఏం జరుగుతున్నది? అనే వివరాలు మాత్రం పోలీసులు చెప్పడం లేదు. పోలీస్ ఉన్నతాధికారులు వెంకటాపురం వస్తున్నట్టు బుధవారం ప్రచారం జరిగింది. దీంతో మావోయిస్ట్ అగ్ర నేత హిడ్మా దళం గురించి ఏవైనా వివరాలు వెల్లడిస్తారని భావించినా, ఉన్నతాధికారులు ఎవరూ రాలేదు. కాగా, కర్రె గుటల్లో కూంబింగ్ జరుగుతున్న మాట వాస్తవమేనని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ చెప్పారు. చత్తీస్‌గఢ్ రాష్ట్ర పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు అందులో పాల్గొంటున్నాయని బుధవారం తెలిపారు. అయితే ఎన్‌కౌంటర్‌లో ఎందరు చనిపోయారు? అనే విషయం తమకు తెలియదని చెప్పారు.

మందుపాతరల నిర్వీర్యం

కాగా గత కొంతకాలం క్రితమే కర్రెగుట్టల చుట్టూ మందుపాతరలు అమర్చామని సామాన్యులు అటువైపు వచ్చి ప్రాణాలు కోల్పోవద్దని మావోయిస్టులు హెచ్చరించారు. తాజాగా పోలీసు బలగాలు గుట్టను చుట్టుముట్టడంతో పాటు గుట్టల చుట్టూ జల్లడపడుతున్నాయి. సుమారు 4 వేల మందికి పైగా సీఆర్‌పీఎఫ్, కోబ్రా, డీఆర్‌జీ, బస్తర్‌ఫైటర్స్ బలగాలతోపాటు.. తెలంగాణ పోలీసులు కూడా కర్రెగుట్టలను చుట్టుముట్టిన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓ వైపు కూంబింగ్ కొనసాగిస్తూనే.. బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్‌లు గుట్టల చుట్టూ మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించి, నిర్వీర్యం చేస్తున్నాయి. తెలంగాణ వైపు.. వెంకటాపురం మండలంలోని రాచపల్లి కలిపాక, మొట్లగూడెం ప్రాంతాల వరకు కూడా బాంబు పేలుడు శబ్దం వినిపిస్తోందని స్థానికులు తెలిపారు. ఈ పేలుళ్లు మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను బలగాలు నిర్వీర్యం చేస్తున్న క్రమంలో సంభవిస్తున్నట్లు సమాచారం.

కాల్పులు విరమణ పాటించండి : పీస్ డైలాగ్ కమిటీ

కాగా కర్రెగుట్టలను భద్రత బలగాలు ముట్టడించిన నేపథ్యంలో పీస్ డైలాగ్ కమిటీ స్పందించింది. కేంద్రం, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝూర్కండ్ ప్రభుత్వాలు వెంటనే కాల్పుల విరమణను పాటించి, మావోయిస్టులతో శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పించాలని పీడీసీ చైర్మన్ జస్టిస్ బి.చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీసీ వైస్ చైర్మన్లు జంపన్న, బాలకృష్ణారావు, కందిమల్ల ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్ వినాయకరెడ్డి, ఎస్.జీవన్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. హింస వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. మావోయిస్టులు ఇప్పటికే మూడు సార్లు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినందున కాల్పులు విరమించాలని కోరారు. కర్రెగుట్టల చుట్టూ 10 వేల మంది పోలీసులను మోహరించి, కూంబింగ్ చేస్తున్నారు. మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసీలను కాల్చిచంపుతున్నారని వారు ఆరోపించారు. కర్రెగుట్ట నుంచి పోలీసు బలగాలను వెనక్కి రప్పించడానికి సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలి అని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు మీ మోసం ఏంటో తెలిసిపోయింది -ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత, ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా, కవిత తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడుతూ, 2001లో కేసీఆర్ ప్రారంభించిన తెలంగాణ ప్రజాపార్టీ (తెరాస) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, "టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చింది" అని పేర్కొన్నారు. వరంగల్ గడ్డ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ ఇచ్చిన ప్రాంతమని, అక్కడే సభలు జరిగినప్పుడు విదేశాల నుండి కూడా మద్దతు వచ్చిందని గుర్తు చేశారు.

ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది" అని ఆమె ఆరోపించారు. "స్కూటీలు, బంగారం ఇస్తామని చెప్పి మహిళలు, విద్యార్థులను మోసం చేశారు" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ మోసాలకు బుద్ధి చెప్పడానికి, మహిళలు పెద్ద ఎత్తున సభకు హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు.

కవిత, కేసీఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడానికి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఆ దిశగా ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "మా సభలో మహిళలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తాం" అని ఆమె పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు.

ఆమె మాటలలో, "రూపాంతరం అంటే సర్వసాధారణం. టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకుని బీఆర్ఎస్‌గా మారింది, కానీ పార్టీ మారలేదు" అని ఆమె స్పష్టం చేశారు.

ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పలు చర్చలను రేపాయి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ దృష్టిపాత్రగా నిలబడింది.

## రియల్ టైమ్ సేవలకు టెక్నాలజీ సహాయం కీలకం: సీఎం చంద్రబాబు

ప్రభుత్వ సేవల డిజిటలైజేషన్, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్" వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఆయన, పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమర్థంగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు.

చంద్రబాబు పేర్కొన్నట్లు, ప్రజల అవసరాలను గుర్తించి, రియల్ టైమ్‌లో సేవలు అందించడమే టెక్నాలజీ లక్ష్యంగా ఉండాలి. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రభుత్వ పరిపాలనను మరింత చక్కదిద్దేందుకు త్వరలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయనున్నారు. అయితే, సాంకేతికతను ఉపయోగించినా ప్రజలపై మానవీయ దృష్టికోణం తప్పక అవసరమని ఆయన హితవు పలికారు.

ఈ వర్క్‌షాప్‌లో భాగంగా, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల డిజిటలైజేషన్‌పై సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారానికి భూరికార్డుల డిజిటలైజేషన్ తక్షణమే పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే 75 శాతం ఫిర్యాదులు భూసంబంధితంగానే ఉన్నాయని ఆయన వివరించారు.

ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌లో మొదటి రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు పాల్గొనగా, రెండవ రోజు విభాగాధిపతులు హాజరయ్యారు. వర్క్‌షాప్‌లో ఏఐ, మెషిన్ లెర్నింగ్ , డీప్ లెర్నింగ్ , చాట్‌జీపీటీ, జెమినీ, డేటా ఆధారిత పాలన, ఏఐ పైలట్ ప్రాజెక్టులు వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

కేంద్ర ఐటీ శాఖ మాజీ కార్యదర్శి చంద్రశేఖర్, వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈఓ ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పౌర సేవలను వేగంగా, సమర్థంగా అందించేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించాలో వివరించడమే ఈ సమావేశ ప్రధాన ఉద్దేశ్యం.

## మెట్రోలో బెట్టింగ్ ప్రమోషన్స్.. మెట్రోరైలు ఎండీకి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ మెట్రో రైల్లో బెట్టింగ్ యాప్ ప్రమోషన్లపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను అడ్వకేట్ నాగూర్ బాబు దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, మెట్రో రైలు ఎండీకి నోటీసులు జారీ చేసింది.

ఈ పిటిషన్‌లో, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లు, ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఈ తరహా ప్రమోషన్లు అనుమతించడాన్ని కోష్చన్ చేశారు. పిటిషనర్ మాట్లాడుతూ, రోజుకు 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైళ్లలో ఇలాంటి బెట్ ఆప్‌ల ప్రమోషన్ ఎలా అనుమతించబడింది అనేది దృష్టి పెట్టారు.

అలాగే, హెచ్‌ఎంఆర్‌ఎల్ లేదా దాని అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడానికి ముడుపులు తీసుకున్నాయో లేదో ఎడీ (ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ద్వారా దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.

2017లో అమల్లో ఉన్న తెలంగాణ గేమింగ్ అమెండమెంట్ యాక్ట్ ప్రకారం, ఈ ప్రవర్తన చట్ట విరుద్ధమని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

హైకోర్టు, పిటిషనర్ ఇచ్చిన పిటిషన్‌ను స్వీకరించి, అన్ని పక్షాల నుండి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేయబడింది.

### ఆ మూడు విషయాల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్ రావు

వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పాటైన తెలంగాణ విజన్ ఈ ప్రభుత్వానికి ఎక్కడ ఉందని నిలదీశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కాపాడుకోవడం, ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బంకచర్ల ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు (ఈఏఈ)కి సంబంధించి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న రూ.8,929 కోట్ల రుణ కేటాయింపులపై చర్యలు తీసుకోలేకపోతున్నదని, ఇక ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఎప్పుడో లక్ష్యం తప్పిందని ధ్వజమెత్తారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ఇచ్చిన వాగ్దానాల అమలులో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో విఫలం అయిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఇవాళ ఎక్స్ వేదికగా ఈ విమర్శలు గుప్పించారు.

## కేసీఆర్ సభ విజయవంతం అవుతుంది : దానం నాగేందర్

ఈనెల 27న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరంగల్‌లో జరగనున్న మహాసభపై కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించబోయే ఈ సభ విజయవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు కేసీఆర్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, అందువల్ల సభకు భారీగా జనం తరలించేందుకు అవకాశం ఉందని నాగేందర్ వ్యాఖ్యానించారు. అలాగే, కంచగచ్చిబౌలి భూముల వివాదంలో ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ చేసిన రీట్వీట్‌లో తప్పు ఏమీలేదని అన్నారు. ఆమె వాస్తవ పరిస్థితులే రీట్వీట్ చేసినట్లు తెలిపారు, అంతేకాదు ఆమె ప్రస్తావించిన అంశం ప్రభుత్వంపై ఏ మాత్రం విమర్శలు చేయడం కాదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ప్రణాళికలు సిద్ధం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, కేసీఆర్ అధ్యక్షతన వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించే ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సభపై ప్రస్తుతకాల రాజకీయ వర్గాలు మరియు ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్‌కు వచ్చిన ఓటమి తర్వాత జరిగే ఈ తొలి సభ కావడంతో, కేసీఆర్ ఏ విషయాలపై ప్రసంగిస్తారు అనే దానిపై భారీ ఆసక్తి నెలకొంది.

## ఎన్డీయేకి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు: అద్దంకి దయాకర్

ఎన్డీయే కూటమికి దగ్గరయ్యేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఆసక్తికర కామెంట్స్ చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. చంద్రబాబు మేము వేరువేరు కాదని కేటీఆర్ అంటున్నాడు. చంద్రబాబుకి కేటీఆర్ వల వేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. చంద్రబాబుకి కేటీఆర్ వల వేస్తున్నారు.

ఎన్డీయే కూటమికి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలి. కనీసం కేసీఆర్ కుటుంబం నుండి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా?. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలి.

అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి అధికారంలోకి తెచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు?. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు ఎవరు?. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలి. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా? టీఆర్ఎస్ పార్టీకా?. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ లేదు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయింది. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా?.

కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారు. చంద్రబాబు, మేము వేరువేరు కాదని కేటీఆర్ అంటున్నాడు. చంద్రబాబుకి మాకు సారూప్యత ఉందని కేటీఆర్ చెబుతున్నారు. హెచ్‌సీయూ విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుండి ఫోటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలి' అంటూ కామెంట్స్ చేశారు.

## స్టాలిన్, కమల్‌హాసన్ ఎందుకు స్పందించడం లేదు

**- రఘునందన్ రావు ఫైర్**

జమ్మూకశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిపై తెలంగాణ బీజేపీ కీలక నేత, ఎంపీ రఘునందన్ రావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకులపై జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల చర్య దుర్మార్గమని అన్నారు. దేశం ఉలిక్కిపడే ఘటన జరిగితే సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ , ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. పైగా ఘటనపై ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రాబర్ట్ వాద్రా వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కాగా, మంగళవారం మధ్యాహ్నం సమయంలో జరిగిన ఈ ఉగ్రదాడి లో పదుల సంఖ్యలో అమాయకులు బలయ్యారు.

తుపాకులతో వందల రౌండ్లు కాల్పులు జరుపడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనపై ఇప్పటికే స్పందించిన ప్రధాని మోడీ , హోంమంత్రి అమిత్ షా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారు ఎక్కడ దాక్కున్నా తీసుకొచ్చి మట్టిలో కలిపేస్తామని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో అక్కడి వ్యాపారులు గొప్ప మనసు చాటుకుంటున్నారు. భయంతో వణికిపోతున్న పర్యాటకులకు సాయం అందిస్తున్నారు. ఆటోలు, ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి ఛార్జీలు లేకుండా ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. మరికొందరు స్థానికులు ఉచితంగా ఆశ్రయం కల్పిస్తున్నారు.

### పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను తిరిగి అప్పగించిన కమలాపూర్ సిఐ ఈ. హరికృష్ణ

కమలాపూర్ ఏప్రిల్ 24 (క్రాంతి న్యూస్): గత వారం రోజుల క్రితం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన శనిగరపు భాస్కర్ 20 వేల రూపాయల విలువ గల సెల్ఫోను పోగొట్టుకున్నాడు. తిరిగి పోగొట్టుకున్న సెల్ ఫోను కమలాపూర్ పోలీసు వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా కేవలం అరగంట వ్యవధిలోనే చేదించి బాధితుడికి కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ అప్పగించడం జరిగింది.



# శ్రీ చైతన్య పాఠశాలను మూసి వేయాలని కరపత్రం ఆవిష్కరణ-ఐక్య విద్యార్థి సంఘాలు.

## గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకువడంలో అధికారులు విఫలం.



మోత్కూర్ 24 ఏప్రిల్(క్రాంతి న్యూస్)ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మోత్కూర్ శ్రీ చైతన్య పాఠశాలను మూసివేయాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉప్పల శాంతి కుమార్,బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మోత్కూర్ పట్టణ అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు మీ విద్యార్థులను గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలలో జాయిన్ చేసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి పోకుండా విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ జాగ్రత్త వహించాలని అన్నారు అదేవిధంగా ఇప్పటికే ఒక అకాడమీ కేర్ మొత్తం పూర్తిచేసి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్తారు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అదేవిధంగా పలుమార్లు శ్రీ చైతన్య పాఠశాల మీద ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయిన కూడా ఫలితం లేకుండా పోయింది అనే విద్యార్థి సంఘం నాయకులు ఆరోపణ చేశారు తక్షణమే శ్రీ చైతన్య పాఠశాలపై డీఈవో గారు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నాయకులు చిపల్లపల్లి చరణ్,జిల్లా రాకేష్,చందు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రవాద కిరాతక చర్యను ఖండిస్తున్నాం

**మతం ముసుగులో ఎవరుచేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**-సిపిఎం**



మోత్కూర్ 24ఏప్రిల్(క్రాంతి న్యూస్):జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో పర్యాటకులపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపిన ఉగ్రవాద కిరాతక చర్యలను సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, మతం ముసుగులో దాడులకు పాల్పడే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం రోజున ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.పహల్గామ్ ఘటన దేశ పౌరులనే కాదు ప్రపంచ దేశాలను సైతం కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సిపిఎం పార్టీ సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆప్తులను కోల్పోయిన వారి కుటుంబాలను అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మతం పేరుతో జరుగుతున్న ఇలాంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలని, అన్ని కోణాల నుండి దర్యాప్తు చేసి దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రవాద ఘటనలు పునరావృతం కాకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు

# భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

**-ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**- స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు**

కమలాపూర్, ఏప్రిల్ 24( క్రాంతి న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో భూభారతి - ఆర్ వో ఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య భూభారతిపై అవగాహన సదస్సుకు హాజరైన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూముల సమస్యలకు సత్వర పరిష్కారం ఉంటుందని, మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలనే ఉదేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందని, ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కాని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని, భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని, అలాగే వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు దశరాజుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.




# రజతోత్సవ సభను విజయవంతం చేయండి



మోత్కూర్ 24ఏప్రిల్(క్రాంతి న్యూస్): తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా,గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం గురువారం రోజు మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామంలో BRS పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ హాజరై మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికులవలె పనిచేసి ఈనెల 27 న వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయుటకు కృషి చేయాలని కోరారు.పనకబండ గ్రామం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు

ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నె బోయిన మచ్చగిరి పైళ్ల రమేష్ పొన్నె బోయిన అంజయ్య పైళ్ల బుచ్చయ్య పొన్నె బోయిన నర్సయ్య బత్తిని సూదర్శన్ ముక్కామల అంజయ్య బత్తిని అంజయ్య వల్లందాసు సత్తయ్య ఓర్సు ఇద్దయ్య వడ్డేపల్లి యాదగిరి బత్తిని సోమయ్య బత్తిని మురళి గంధమాల కిష్టయ్య బత్తిని మల్లేష్ లోతుకుంట యాదయ్య మారుపాక శేఖర్ బట్టు రాజమల్లు లోతుకుంట బక్కయ్య బత్తిని వంశీ పొన్నె బోయిన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి

**-ఎమ్మెల్యే మందుల సామేల్**



మోత్కూర్ 24ఏప్రిల్(క్రాంతి న్యూస్):భూసమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంపై ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు భూమి హక్కుల చట్టం-2025కు అనుసంధానంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా,యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని గురువారం ఒక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సుకు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మాట్లాడుతూ, రాష్ట్రాన్ని భూవివాదాలులేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించామని వెల్లడించారు.వ్యవసాయ భూములు,వ్యవసాయేతర భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి మండల ప్రత్యేక అధికారి యాదయ్య. ఎంపీడీవో బాలాజీ. ఎమ్మార్వో ఉపేందర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి పిఏసిఎస్ పేలపూడి వెంకటేశ్వర్లు. మార్కెట్ డైరెక్టర్. ఎండి సమీర్. అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఉపాధి పని దినాలు కుదింపుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్




మోత్కూర్ 24ఏప్రిల్(క్రాంతి న్యూస్) కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 8 కోట్ల నుండి 6.5 కోట్ల పని దినాలను తగ్గించడానికి వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడాలని తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ బిజెపి ఎంపీలు మంత్రులు నోరు విప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేసినారు.

గురువారం మోత్కూరు మండల పరిధిలోని దత్తప్పగూడెంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రం 1.5 కోట్ల పని దినాలను కోల్పోతుందని లక్షలాది కుటుంబాలు పని కోసం ఇతర ప్రాంతాలకు వలసబోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనుల కోసం వలసలు వెళ్లే వారిని నిలవరించడం కోసం గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజుల పనిని గ్యారెంటీ చేసిందని ఈ మౌలిక ఉద్దేశానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఒక పథకం ప్రకారమే గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలను నీరుగారి స్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కొత్త జాబ్ కార్డులను ఇవ్వకుండా పంపిందని, పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులను కోత విధించిందని, ఉదయం పూట సాయంత్రం పూట ఆన్లైన్ మస్టర్ , ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు ఉపాధి జాబ్ కార్డు నంబర్ల ఆన్లైన్ పేరుతో కోట్లాదిమంది పేదలను ఉపాధి పనికి దూరంగా పెట్టిందని ఆవేదన వెలిబుచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలుగా ఉన్న దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు మూడు పూటల బువ్వ తినడం చూసి తట్టుకోలేకనే బిజెపి పేదల పొట్ట కొట్టాలని చూస్తుంది తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చెశారు. లేని పక్షంలో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని యాదగిరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, సుజాత, వసంత, మారెమ్మ, బిక్షం, రమేష్, జానకి, కిష్టయ్య, నరసయ్య, జనమ్మ, సైదులు రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రీడలో తాను బలి..

## 'సస్పెన్షన్ తాత్కాలిక విరామం'.. మళ్లీ వస్తానన్న దువ్వాడ



రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు, ఏ పార్టీ వైపు వెళ్తారో తెలీదు. అందుకే ఈ మధ్యకాలంలో చాలామంది నేతలు ఆచితూచి మాట్లాడుతున్నారు.. ఆపై అడుగులు వేస్తున్నారు. అలాంటి వారిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు ఒకరు. ఆయన మాటలకు అర్థాలు ఎప్పుడూ వేరుగానే ఉంటాయి. దాని లోతుల్లోకి వెళ్తే తప్ప ఎవరికీ అర్థం కాదు. ఇప్పుడు అదే చేస్తున్నారు.

దువ్వాడ రియాక్ట్ వెనుక

దువ్వాడ శ్రీనివాసరావు.. సరిగ్గా ఐదేన్నరేళ్ల కిందట మీడియా ముందు కంటతడి పెట్టి బాగా పాపులర్ అయ్యారు. అంతేకాదు అచ్చెన్నాయుడ్ని ఏకి పారేశారు. బహుశా అదే ఆయనకు వైసీపీలో పదవి వచ్చేలా చేసిందని ఫ్యాన్స్ పార్టీ నేతలు సమయం వచ్చినప్పుడు చెబుతారు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆయన్ని మండలికి పంపింది. వైసీపీ హయాంలో జాగ్రత్త వ్యవహరించారు. మీడియా ముందుకొచ్చి టీడీపీ నేతలపై ఒంటికాలిపై లేచేశారు.

పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ యవ్వారం బయటకు వచ్చింది. ఆయన డబుల్ మేటర్ వ్యవహారం పార్టీని మరింత ఇరకాటంలో పెట్టిందని కొందరు నేతలు ఓపెన్‌గా చెబుతారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోమని పెద్దలు చెబుతున్నారు. ఆయన పదవిలో ఉండగానే హైదరాబాద్ వస్త్రాల దుకాణం ఓపెన్ చేశారు.

అప్పుడు మీడియాతో మాట్లాడిన ఆయన, రాజకీయాలు వేరు.. వ్యాపారం వేరని వెల్లడించారు. ఈ వ్యవహారం జరిగి మూడు వారాల తర్వాత దువ్వాడను వైసీపీ సస్పెన్షన్ వేటు వేసింది. ఈనెల 22న ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీనిపై దువ్వాడ తన మిత్రులతో మాట్లాడి, అప్పుడు ఓ వీడియో రిలీజ్ చేశారు.

వైసీపీ వేటుపై దువ్వాడ శ్రీనివాస్ రియాక్ట్ అయ్యారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన అధినేత జగన్‌కు ధన్యవాదాలు తెలిపి, చెప్పాల్సిన నాలుగు మాటలు చెప్పేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేశానని, వ్యక్తిగత కారణాల వల్ల సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్‌తో అడుగులు.. జగన్‌తో నడుస్తున్న తనకు నా మనసులో అధినేత ఎప్పుడు చిరస్మరణీయడని కొనియాడారు. రాజకీయ క్రీనీడలో తాను బలైయ్యానని మనసులోని మాట బయటపెట్టారు.

పాతికేళ్లగా ప్రజా జీవితంలో ప్రజాసేవనే పరమావధిగా భావించానని, ఏనాడూ పార్టీకి దోహం చేయలేదన్నారు. అధికార దుర్వినియోగం, భూకబ్జాలు, అవినీతి జోలికి వెళ్లలేదన్నారు.'సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం' మాత్రమేనని కొత్త నిర్వచనం చెప్పారు. ఈ సందర్భంగా గురజాడ కొటేషన్ కూడా చెప్పారనుకోండి.. అది వేరే విషయం.

ఇకపై స్వతంత్రుడిగా ప్రజల కోసం, నమ్ముకున్న వారి కోసం నిరంతరం కష్టపడతానన్నది ఆయన వెర్షన్. త్వరలో మళ్ళీ రెట్టింపు ఉత్సాహంతో వస్తానని అన్నారు. అన్నింటికీ కాలమే సమాధానం ఇస్తుందని, ఊపిరి ఉన్నంతవరకు మీ సేవలో ఉంటానన్నారు. అవసరం ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షంగా ఉపయోగపడేందుకు కృషి చేస్తానన్నారు. చివరలో జగన్ కు హృదయ పూర్వక నమస్కారాలు అంటూ ముగించారు.

# ముంబై నటి కేసు.. జైలుకి ఐపీఎస్ బయటకు

: తోటి ఉద్యోగులు చేత సెల్యూట్ కొట్టించుకునేవారు.. సార్ అని అందరూ గౌరవం ఇచ్చేవారు. ఇప్పుడు కటకటాల పాలయ్యారు ఆ అధికారి. చాలామంది అధికారులకు ఆయన గుర్తు ఉండే ఉంటుంది సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు. ముంబై నటి కాదంబరీ జెత్వానీ వేధింపుల కేసులో ఆయన గుట్టు అంతా బయట పెట్టేశారు అధికారులు. వైసీపీ హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించిన ఆయన, నటి విషయంలో కొందరు ఐపీఎస్ అధికారులను ఎలా ఉపయోగించుకున్నారో కళ్లకు కట్టినట్టు రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు.

ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు, సిన్సియర్ అధికారిగా పేరు తెచ్చుకున్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు. కాదంబరి కేసులో ప్రతీది ఆయన చెప్పినట్టే జరిగిందని పేర్కొన్నారు. పైస్థాయిలో ఏం జరిగింది అనేది బయటకు రాలేదు. కాకపోతే నటిని వేధించడం, కొంతమంది అధికారులను బెదిరించి మరీ పనులు చేయించినట్టు తేల్చారు. అక్రమ కేసులు బనాయించేందుకు నకిలీ పత్రాలు సైతం క్రియేట్ చేసిన ఘనడు. విచారణకు రావాలని అధికారులు నోటీసులు ఇస్తే.. తనకేంటి సంబంధమని దబాయించిన వ్యక్తి ఆయన. కాలం బాగుంటే రేపో మాపో ఏపీ డీజీపీ కావాల్సిన వ్యక్తి జైలుకి వెళ్లారు.

జైలుకి ఐపీఎస్ ఆంజనేయులు

ముంబై నటి కాదంబరి జెత్వానీవేధింపుల కేసులో ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులకు న్యాయస్థానం మే 7 వరకు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో ఆయన్ని కస్టడీకి తీసుకోవాలని భావిస్తున్నారు అధికారులు. దీనికి సంబంధించి రేపో మాపో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. వేధింపుల వెనుక ఎవరి ప్రమేయం ఉంది అనేది తెలాల్సివుంది. అది తెలిస్తే ఈ కేసు క్లయిమాక్స్‌కు వచ్చినట్టే. రిమాండ్ సందర్భంగా న్యాయస్థానంలో పావు గంటపాటు ఆంజనేయులు స్వయంగా తన వాదనలు వినిపించారు.

కోర్టులో ఆంజనేయులు వాదనలు

తాను విచారణకు సహకరించడం లేదన్న వాదనల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు ఆంజనేయులు. జెత్వాని ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసులు తనపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు, సాక్షిగా తాను లేనన్నారు. ఆ కేసులో విచారణకు ఎందుకు హాజరు కావాలో చెబితే వస్తానని అధికారులకు వివరించినట్టు న్యాయస్థానం ముందు వెల్లడించారు. ఈ కేసును తాను ఏస్థాయిలో పర్యవేక్షించలేదని చెప్పే ప్రయత్నం చేశారు.

కేసు నమోదు చేసి చాలా నెలలు గడుస్తున్నా, తాను ఎక్కడికీ పారిపోలేదని గుర్తు చేశారు. వాంగ్మూలం ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నట్టు విశాల్‌గున్నీ తనకు ఫోన్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. వాంగ్మూలం ఇవ్వవద్దని తాను ఐపీఎస్ విశాల్‌గున్నీకి చెప్పానని, శాఖాపరంగా చేపట్టిన విచారణ ఆధారంగా చేసుకుని తనను అరెస్టు చేయడం తప్పన్నారు. న్యాయస్థానంలో ఆంజనేయులు కేవలం చెప్పాల్సిన నాలుగు ముక్కలు చెప్పేశారు. కాకపోతే వాటికి ఎలాంటి ఆధారాలు లేవు.

రేపో మాపో కస్టడీకి ప్లాన్

11 పేజీల రిపోర్టును రిమాండ్ రిపోర్టులో దేశంలో ఏ ఐపీఎస్ అధికారి చేయని ఆరాచకాలు ఆయన చేసినట్టు ప్రస్తావించారు. ఫేక్ డాక్యుమెంట్స్ పేరుతో ఆస్తి కొనుగోలు చేశారంటూ విద్యాసాగర్.. కాదంబరిపై కేసు పెట్టాడు. 100 రూపాయల పాత స్టాంప్ పేపర్‌ని థానెలో కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు. దానిపై విద్యాసాగర్ సంతకం ఆమె ఫోర్జరీ చేసినట్టు క్రియేట్ చేశారు. కేసు నమోదుకు ముందుగానే ఐపీఎస్ అధికారులు విశాల్ గున్నీ, క్రాంతి రానా టాటాలను ముంబైకి తరలించడం, ఆపై అరెస్టు చేశారు. ఈ కేసులో తాము ఇన్వాల్వ్ కామని ఐపీఎస్ విశాల్ గున్నీ చెప్పారు. వెంటనే ఆయన్ని సీఎంవోకి పిలిచి వార్నింగ్ ఇచ్చిన విషయాన్ని వివరించారు. ఇదే విషయాన్ని విచారణ అధికారులకు ఆయన చెప్పారు. ఈ కేసులో వైసీపీ నేత విద్యాసాగర్-ఏ1 కాగా, పీఎస్ఆర్ ఆంజనేయులు-ఏ2గా ఉన్నారు. ఐపీఎస్ కాంతిరాణా తాతా-ఏ3, విశాల్ గున్ని-ఏ6 గా పేర్కొన్నారు. ఈ కుట్ర అంతా అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిందని, ఇదంతా నిందితుల కాల్ డేటా విశ్లేషణలో తేలిందన్నారు.

# అర్ధ శతకంతో మెరిసిన హిట్‌మ్యాన్.. సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం



ఐపీఎల్ 18వ సీజన్లో ముంబై ఇండియన్స్ జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది.

సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు. ధాటిగా ఆడుతున్న జాక్స్‌ను పెవిలియన్ పంపాడు. దాంతో, 77 వద్ద రెండో వికెట్ పడింది. అనంతరం సూర్యకుమార్ యాదవ్(40).. తన మార్క్ షాట్లతో అలరిస్తూ లక్ష్యాన్ని కరిగించాడు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన రోహిత్.. విజయానికి 14 పరుగుల దూరంలో ఔటయ్యాడు. తిలక్ వర్మ(2)తో కలిసి సూర్య లాంఛనం ముగించాడు. జీషన్ వేసిన 16వ ఓవర్లో రెండు ఫోర్లతో ముంబైని గెలిపించాడు. దాంతో, పాండ్యా సేన వరుసగా నాలుగో విజయంతో 10 పాయింట్లు సాధించింది.



పద్దెనిమిదో సీజన్‌లో అనిశ్చితికి కేరాఫ్‌గా మారిన సన్‌రైజర్స్ భారీ మూల్యం చెల్లించుకుంది. కీలకపోరులో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మొదట ముంబై పేసర్ల ధాటికి టాపార్డర్ విఫలంకావడంతో.. 35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆరెంజ్ ఆర్మీని హెన్రిచ్ క్లాసెన్(71) ఆదుకున్నాడు. ఒత్తిడిలోనూ ఖతర్నాక్ హాఫ్ సెంచరీ బాదిన అతడు ఇంప్యాక్ట్ ప్లేయర్ అభినవ్ మనోహర్(43)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ.. ముంబై బౌలర్లపై విరుచుకుపడుతూ ఐదో వికెట్‌కు 99 రన్స్ జోడించారు. దాంతో, వందలోపే కుప్పకూలేలా కనిపించిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 143 పరుగులు స్కోర్ చేయగలిగింది.

# జమ్మూ కాశ్మీర్లో పర్యటకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లమద్ది సుదర్శన్ రెడ్డి

వనపర్తి ప్రతి నిధి,24,(క్రాంతిన్యూస్ పెద్ద మందడి: జమ్మూ కాశ్మీర్ లోని, పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని కాంగ్రెస్ నాయకులు నల్లమది సుదర్శన్ రెడ్డితీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ, భారతదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు, మత సంస్థలు ఉగ్రవాద సంస్థలకు అండగా నిలుస్తూ, ఆశ్రయం కల్పిస్తూ ఉన్నాయని, ఇప్పటికైనా వారు ఉగ్రవాదులకు సహాయం అందించడం ఆశ్రయం కల్పించడం మానుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో వారికి కూడా, వాళ్ల చేతిలో ఏదో ఒక రోజు గట్టిగా బుద్ధి చెప్తారని, అదేవిధంగా పాకిస్తానీ కూడా ధీటైన సమాధానం ఇస్తుందని "ఈట్ క జవాబు-పత్తర్ పే దేంగే" నినాదాన్ని చూపెడతారని అన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా తన బుద్ధి మార్చుకోవాలని, లేదంటే సరైన సమాధానం ఏదో ఒక రోజు చెప్పవలసి వస్తుందని జోస్యం చెప్పారు. చనిపోయిన వారి మృతులకు నివాళు లర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని విచారణ వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్లో పర్యటించడానికి వెళ్లిన యాత్రికులపై ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిలటరీ దుస్తుల్లో



ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, మొత్తం ఘటనపై సమగ్ర విచారణ చేయ్యడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా, కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాద దాడులకు నిరసనగా బంద్ ప్రకటించి, పాటించడం మంచి పరిణయం అని అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాద దాడిని ఆసరాగా చేసుకొని, దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని .. ఉగ్రవాద చర్యను ఖండించడంతోపాటు మృతుల కుటుంబాలకు అందరం అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.


## పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్



మంథని, ఏప్రిల్ 24 (క్రాంతిన్యూస్ ): తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. గురువారం మంథని పట్టణం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మాచిడి రవితేజ వాళ్ళ అత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, బెజ్జాల హరికిరణ్ సావిత్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, తోట పుల్లమ్మ ఇదివలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, శ్రీపాద కాలనీలో పింగళి మోహన్ రెడ్డి, ఐలి లింగయ్య, యేలకోరు సురేందర్ రెడ్డి, ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, నాయకులు వోడ్నాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు పెంటరి రాజేందర్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రేణిగుంట సదయ్య

పరకాల( ఏప్రిల్ 24 క్రాంతిన్యూస్ ) శాయంపేట మండలంలోని తహరాపూర్ గ్రామ నివాసులు కొమ్ముల మల్లయ్య రమ గార్ల కుమారుడు నాగులు నిత్య (అమ్ములు) వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ముల పరమేశ్వర్ ములుగు జిల్లా నాయకులు ఆర్టీసీ డ్రైవర్ దూడపాక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## డ్రగ్స్ అమ్మకదారులకు హెచ్చరించిన జేపీసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి

భీమదేవరపల్లి ఏప్రిల్ 24( క్రాంతిన్యూస్ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చేపడుతున్న డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా 4 వ రోజు కొప్పూరు, విశ్వనాథ రెడ్డి కాలనీ, భీమదేవరపల్లి, ముత్తారం, కొత్తపెల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున మహిళల చైతన్య ర్యాలీలు నిర్వహించారు. ఈ యాత్రలో హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడవలసినదిగా మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇల్లు అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకనాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి చదువుకునే విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగాలు చేసుకొనేటువంటి యువత వరకు విస్తరించి బానిసలుగా మార్చి తల్లిదండ్రులకు ఇటు సమాజానికి విధ్వంసకర శక్తులుగా తయారుచేస్తున్నది.కడుపునిండా కనిపెంచిన తల్లిదండ్రులు, పిల్లలకు జ్ఞాన బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు నిత్యం వారిని పరిశీలిస్తూ జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. పోలీసులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవానందం, కవ్వా లక్ష్మారెడ్డి,డ్యాగల సారయ్య, జేపీసీ హుస్నాబాద్ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ జేపీసీ నాయకులు ఎమ్మార్పీస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి మాదిగ, ఏదులాపురం తిరుపతి, ఎస్ ఆర్ టి కాలేజ్ ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి, మాజీ జెడ్పిటిసి గద్ద రాజమణి, మాజీ సర్పంచ్ కొత్త కొండ మొగిలి, గద్ద కుమారస్వామి,శ్రీదేవి గాండ్ల పద్మ,ఉప్పుల కుమారస్వామి, రేణుక, జయ ఆశీర్వాదం, వేముల జగదీష్,కోమ్ముల రవి, గట్టు ప్రభాకర్,సీఏ కొమ్ముల స్వరూప, సీసీ బాలచందర్, సి ఏ లు సరళ, శ్రీలత, అరుణ, జి స్వరూప, సంధ్య, సాతుర్ రాణి, పూలు కవిత, మీకల సోనీ,కొత్త పెల్లి స్వప్న తదితరలు పాల్గొన్నారు.

## మా ఊరి కథలలో అచ్చ సుదర్శన్ జీవిత కథ

పరకాల( ఏప్రిల్ 24 క్రాంతిన్యూస్ : హనుమకొండ జిల్లా నడికుడ మండల లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అచ్చ సుదర్శన్ జీవిత చరిత్ర భవాని సాహితీ వేదిక కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గుండ మీది కృష్ణమోహన్ అనే కవి మా ఊరి కథలు(స్ఫూర్తి మంతుల చరిత్రలు) అను పుస్తకాన్ని రాయడం జరిగింది. ఈ పుస్తకాన్ని ఈరోజు ఓపెనింగ్ చేయడం జరిగింది.అట్టి పుస్తకంలో అచ్చ సుదర్శన్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని కవి రాయడం జరిగింది. తాను బీదరికం నుంచి నుంచి ఎదిగి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా చేరుకున్న కథను ఇతర ఉపాధ్యాయులకు,యువకులకు స్ఫూర్తిగా ఉందని, చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించాడని కవి గుండ మీది కృష్ణమోహన్ అన్నారు. అందుకే స్ఫూర్తి మంతుల చరిత్ర లో అచ్చ సుదర్శన్ కు స్థానం దక్కిందని అన్నారు




## పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ

పరకాల (ఏప్రిల్ 24 క్రాంతిన్యూస్ )పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ శ్రీశైలం రైస్ మిల్ వ్యాపారవేత్త రామిని శ్రీశైలం గారు నిన్నటి దినమున అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ గారు, 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు



## పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య వంచ శ్రీనివాసరెడ్డి తెలుగుదేశం పార్టీ

కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఉగ్రదాడుల్లో జమ్మూ కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున సంతాపం ప్రకటించడ మైనది. 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తీవ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉంది. మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని క్షతగాత్రులకు సరియైన వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాము. హిందూ అయితేనే కాల్చి చంపడం దేనికి సంకేతం. మోడీ గారు ఆలోచించాలి. నా భర్తను చంపారు నన్ను చంపండి అని నూతనంగా పెళ్లయిన ఒక జంట వేడుకుంటే మోడీకి చెప్పుకోండి అని అనడం ఎంత దుర్మార్గం. హిందువుల మరణానికి మోడీ బాధ్యులైనప్పుడు సరైన చర్యలు తీసుకోక చూస్తూ ఊరుకోవడం దేనికి? అట్లాంటి ఉగ్ర మూకుల పట్ల మోదీ సర్కార్ ఎందుకు కాలయాపన చేస్తుంది. ఉగ్ర మూకలను ఎదుర్కోవడానికి భారత సైనిక బలం సరిపోవడం లేదా? ఇది కేంద్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. భారత ప్రజలు ముష్కరణల దాడుల పట్ల భయం భయంగా ఎందుకు బ్రతకాల్సి వస్తుంది. మనదేశంలో మనకు రక్షణ లేకపోతే భారతదేశంలో హిందువులు బ్రతకడం దేనికి? పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడిని కేంద్రం ఎందుకు చూస్తూ ఊరకుంటుంది. కేంద్రం పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడులు జరిగినప్పుడు సరైన చర్యలు తీసుకుంటే ఈరోజు పహల్గం లో ఈ దాడి జరిగేదనా?. అందుకు నిరసన తెలియజేస్తూ




తీవ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ

సముద్రమంత శోకంలో ఉన్న వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నాము.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమైనప్పుడు ముష్కరులు మన హిందువులను ఎందుకు చంపుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ మనదని అది భారత్ లో అంతర్భాగమేనని ఎందుకు కేంద్రం చెప్పలేక పోతుంది. అక్కడున్న ఉగ్రవాద ముష్కరులపై ప్రతిదాడి ఎందుకు చేయలేక పోతుంది? భారత్ లో హిందువులకు రక్షణ లేకపోతే ఈ హిందూ దేశం ఏం కావాలో మోడీ ఆలోచించాలి. మోడీ మోడీ అంటూ హిందూ సమాజం బ్రతుకుతున్న ఈ భారత ప్రజలను మోడీ అక్కున చేర్చుకొని హిందువులకు భరోసా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నిస్తున్నాను. అందుకు భారత్ ప్రజలు కూడా ఆలోచన చేయాలి. కొన్ని పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని హిందూ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరడమైనది. ప్రతిపక్షాలు ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం హిందువులను ఊచకోత కోస్తుంటే ఎందుకు మాట్లాడరు. హిందువుల ఓట్లు కావాలి కానీ హిందువుల మానప్రాణాలను రక్షించే బాధ్యత మీకు లేదా? హిందువులారా మేల్కొనండి.

## డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

### -జేపీసీ భీమదేవరపల్లి చైర్మన్ డ్యాగల సారయ్య

భీమదేవరపల్లి ఏప్రిల్ 24( క్రాంతిన్యూస్ ): గత నాలుగు రోజుల క్రితం భీమదేరుపల్లి మండల్ లోని మాణిక్య పూర్ గ్రామంలో ప్రారంభమైన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర ప్రారంభమై మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో యాత్రలు చేసి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం రోజున ముల్కనూర్ వెంకట సాయి గార్డెన్ లో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర సభ జరగనుంది కావున భీమదేవరపల్లి మండలం లోని అన్ని గ్రామాల నుంచి మహిళా సంఘాలు, జేఏసీ సంఘం నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు,ఎమ్మార్పీ సంఘ నాయకులు, ప్రజాసంఘ నాయకులు, అధికారులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జేపీసీ హుస్నాబాద్ నియోజకవర్గం చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్,అంబేద్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్లపల్లి ఆశీర్వాదం మాదిగ, ఎస్ ఆర్ టి కాలేజ్ ప్రిన్సిపాల్ ఎదుల పురం మొగిలి, డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుంచు ఐలయ్య తదితరులు పాల్గొంటారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి.

### ప్రతి ఒక్కరు గులాబీ జెండాతో కదలాలి. పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి.

పరకాల (ఏప్రిల్ 24క్రాంతిన్యూస్ ) టిఆర్ఎస్ రజతోత్సవ సభకు తెలంగాణ ప్రజలు తరలిరావాలని పరకాల మాజీ ఎంపీటీసీ, మలిదశ ఉద్యమకారుడు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కష్ట నష్టాలకు ఓర్చి తెచ్చుకున్న తెలంగాణ, మోసపూరిత కాంగ్రెస్ చేతుల్లో పడి ఆగమైపోతున్నదని, వారి పాలనను ఎండగట్టి తెలంగాణను కాపాడుకునే దశలో ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీ ఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా జనాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదువులను లెక్కచేయలేదని, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించినట్లు గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న ప్రతి ఒక్కరు గులాబీ జెండాతో సభకు కదలాలని కోరారు.



# ఆరోగ్య క్రాంతి



## నేరేడు పండ్లతో ఎన్ని లాభాలో

హెల్త్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):వేసవి కాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో నేరేడు పండ్లు కూడా ఒకటి. వేసవి కాలం ముగింపు దశకు వచ్చే సరికి ఈ పండ్లు మనకు చాలా ఎక్కువగా లభిస్తాయి. అయితే ఈ పండ్లను తినేందుకు అసలైన సీజన్ ఇదే. నేరేడు పండ్లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. నేరేడు పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో నేరేడు పండ్లు, వాటి విత్తనాలను ఉపయోగిస్తారు. అనేక వ్యాధులను నయం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.



రోగ నిరోధక శక్తికి..

నేరేడు పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. లేదా ఈ పండ్లకు చెందిన విత్తనాలను పొడిగా చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజానికి 30 నిమిషాల ముందు తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

గుండె ఆరోగ్యానికి..

నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో పాలిఫినాల్స్ ఇంకా ఆంథో సయనిన్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గాలనుకునే వారికి..

నేరేడు పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. అంత సులభంగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ పండ్లను తింటే శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే పుండ్లు త్వరగా మానిపోతాయి. విరేచనాల సమస్య ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. ఇలా ఈ పండ్లతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

## రక్తదానం చేస్తే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసుకోండి

హెల్త్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రక్తం మన శరీరానికి ఇంధనం లాంటిది. ఒక వాహనంలో ఎంత నాణ్యమైన ఇంధనం పోస్తే ఆ వాహనం ఎంత నాణ్యంగా, మన్నికగా నడుస్తుందో, మన శరీరంలో ప్రవహించే రక్తం కూడా వ్యర్థాలు, టాక్సిన్లు లేకుండా శుభ్రంగా ఉండాలి. అప్పుడే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాలు రాకుండా ఉంటాయి. రక్తం మనకు ఇంధనంగానే కాక శరీర భాగాలకు పోషకాలను, ఆక్సిజన్‌ను అందించేందుకు కూడా ఉపయోగపడుతుంది. వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు వ్యాధి నిర్ధారణ కోసం ముందుగా రక్త పరీక్షలనే చేస్తారు. రక్తాన్ని పరీక్షించడం ద్వారా అనేక విషయాలు తెలుస్తాయి. ఇలా మన శరీరంలో రక్తం కీలకపాత్ర పోషిస్తుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది తమకు కావల్సిన రక్తం సరైన సమయానికి అందక ప్రాణాలను కోల్పోతున్నారు.

కొత్త శక్తి వస్తుంది..

పలు రకాల వ్యాధుల బారిన పడిన వారితోపాటు సర్జరీలు చేయించుకునే వారికి కూడా అధిక మొత్తంలో రక్తం అవసరం అవుతుంది. అందుకు గాను బ్లడ్ బ్యాంకులు పనిచేస్తాయి. కావల్సిన రక్తాన్ని అందిస్తాయి. అయితే రేర్ బ్లడ్ గ్రూప్స్ అయితే రక్తం లభించడం కష్టమవుతుంది. దీంతో రోగికి చికిత్స అందించడం, ప్రాణాలను నిలబెట్టడం కష్టమవుతుంది. కనుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని చెబుతుంటారు. అయితే రక్తదానం అంటే శరీరంలో ఉన్న శక్తిని అంతా కోల్పోయినట్లుగా కొందరు ఫీలవుతారు. కానీ ఇందులో ఎంత మాత్రం నిజం లేదు. ఎందుకంటే రక్తదానం చేస్తే శక్తిని కోల్పోరు సరికదా, కొత్త శక్తి వస్తుంది. అలాగే పలు లాభాలు కూడా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

హార్ట్ ఎటాక్స్ రాకుండా..

రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్తగా రక్తం తయారవుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. తరచూ రక్తదానం చేసేవారికి హార్ట్ ఎటాక్ లు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. కాబట్టి రక్తదానం చేస్తూ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే రక్తదానం చేయడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. కొందరికి రక్తం మరీ చిక్కగా ఉండడం వల్ల రక్తనాళాల్లో క్లాట్స్ ఏర్పడుతాయి. దీన్ని నివారించేందుకు రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతారు. అయితే ఇలాంటి వారు తరచూ రక్తదానం చేస్తుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రక్తం పలుచగా మారడమే కాదు, రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్ కరిగిపోతాయని, దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చని అంటున్నారు.



లివర్ ఆరోగ్యానికి..

రక్తదానం తరచూ చేయడం వల్ల శరీరంలో ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో కణాలు కొత్తగా ఏర్పడుతాయి. ఫలితంగా క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. రక్తదానంతో క్యాన్సర్ ను అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తరచూ రక్తదానం చేసే వారి రక్తం శుభ్రంగా ఉంటుందని తేలింది. రక్తంలో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. అలాగే శరీరం డిటాక్స్ అవుతుందని అంటున్నారు. రక్తదానం చేస్తుంటే శరీరంలో ఐరన్ లెవల్స్ పెరుగుతాయి. దీంతో లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. రక్తదానం చేయడం వల్ల సుమారుగా 600 క్యాలరీల వరకు ఖర్చువుతాయని అధ్యయనాల ద్వారా తేలింది. అందువల్ల తరచూ రక్తదానం చేస్తుంటే అధిక బరువు తగ్గి బరువు నియంత్రణలో ఉంటుందని అంటున్నారు. కాబట్టి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, దీంతో ఆరోగ్యంగా కూడా ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు.

## మండుటెండల్లో మీ గుండె జర భద్రం..

హెల్త్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఎండలు తారెత్తిస్తున్నాయి.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు.. ఈ క్రమంలో వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె రోగులకు చాలా ప్రమాదకరం అని వైద్యులు చెబుతున్నారు.. అయితే.. గుండె జబ్బులు ఉన్న రోగులు శీతాకాలంలో తమ గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వేసవిలో కూడా అదే అవసరం ఉంటుందని చెబుతున్నారు. ఇందులో కొంచెం అజాగ్రత్తగా ఉన్నా మీరు ఆసుపత్రిలో చేరే అవకాశం ఉంది.. శీతాకాలంలో ధమనులు కుంచించుకుపోతాయి.. దీనివల్ల గుండెపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వేసవిలో గుండె ధమనులు కూడా ప్రభావితమవుతాయి.

గుండె జబ్బులు ఉన్నవారు వేసవిలో కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఇప్పటికే గుండె జబ్బులతో బాధపడుతున్నవారు వేసవిలో తమ గుండె ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి ఉంటుంది. గుండె అధికంగా పనిచేయడం వల్ల మీరు ఆసుపత్రిలో చేరాల్సి రావచ్చు. అందువల్ల, వేసవిలో మిమ్మల్ని మీరు చల్లగా ఉంచుకోవడానికి ప్రయత్నించండి.. మీ గుండెపై అదనపు భారం వేయకండి.



వేసవిలో ఏమి జరుగుతుంది?..

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉంటే శరీరం వేడిగా మారుతుందని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తున్నారు. శరీరాన్ని చల్లగా ఉంచడానికి, గుండె బలంగా కొట్టుకోవాలి.. శరీరంలోని ప్రతి భాగానికి రక్తాన్ని సరఫరా చేయాలి. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనికోసం గుండె ఎక్కువగా పనిచేయాలి. దీనితో పాటు, గుండె రోగులకు హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, ఆంజినా, గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, అధిక వ్యాయామం మానుకోండి.. మిమ్మల్ని మీరు చల్లగా ఉంచుకోవడానికి ప్రయత్నించండి.

మీ హృదయాన్ని ఎలా కాపాడుకోవాలంటే..

వేసవిలో మిమ్మల్ని మీరు చల్లగా ఉంచుకోవడం ద్వారా మీ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎండలో బయటకు వెళ్లకుండా ఉండండి. ఎండలో ఎక్కువసేపు ఉండకండి. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోండి. సమతుల్య ఆహారం తీసుకోండి.. మద్యం, ధూమపానం మానుకోండి. చల్లని ప్రదేశంలో ఉండండి. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఉపయోగించండి. తేలికపాటి దుస్తులు ధరించండి. రోజుకు రెండుసార్లు స్నానం చేయడానికి ప్రయత్నించండి. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒత్తిడికి దూరంగా ఉండండి. దీనితో పాటు, జంక్ ఫుడ్, స్పైసీ ఫుడ్ మానుకోవాలని వైద్యులు



క్రాంతి
గురువారం 24 ఏప్రిల్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## ఇషాన్ కిషన్‌ను ట్రోల్ చేస్తున్న ఎస్ఆర్‌హెచ్ అభిమానులు..

స్పోర్ట్స్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ముంబై ఇండియన్స్ చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ట్రెంట్ బౌల్ట్ (4-0-26-4), దీపక్ చాహర్ (4-0-12-2), హార్దిక్ పాండ్యా (3-0-31-1), బుమ్రా (4-0-39-1), సాంట్నర్ (4-0-19-0) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల కోల్పోయి 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. 35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన సన్‌రైజర్స్‌ను క్లాసెన్ (71), అభినవ్ మనోహర్ (43) ఆదుకున్నారు.

అనంతరం ఛేదనలో ముంబై ఆదిలోనే రికెల్టన్ (11) వికెట్ కోల్పోయినా.. రోహిత్ (46 బంతుల్లో 70; 8 ఫోర్లు, 3 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (19 బంతుల్లో 40 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి తమ జట్టును గెలిపించారు. ముంబై మరో 26 బంతులు మిగిలుండగానే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ గెలుపుతో ముంబై వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.

ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్ ఇషాన్ కిషన్ వ్యవహరించిన తీరుపై సొంత అభిమానులే తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇషాన్ ముంబై ఇండియన్స్‌తో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని ఆరోపిస్తున్నారు. ఇషాన్ తమను నమ్మించి వెన్నుపోటు పొడిచాడని దుయ్యబడుతున్నారు. ఇకపై సన్‌రైజర్స్ యాజమాన్యం అతనికి అవకాశాలు ఇవ్వకూడదని డిమాండ్ చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే.. సొంత మైదానంలో ఎస్ఆర్‌హెచ్ నిన్న ముంబై ఇండియన్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ అంపైర్ ఔట్ ఇవ్వకపోయినా తనంతట తానే మైదానాన్ని వీడాడు. హెడ్ ఔటయ్యాక మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్.. దీపక్ చాహర్ వేసిన ఇన్నింగ్స్ 3వ ఓవర్ తొలి బంతిని లెగ్ సైడ్ దిశగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతి ఇషాన్ బ్యాట్‌ను మిస్సై వికెట్ కీపర్ రికెల్టన్ చేతికి వెళ్లింది. బంతికి బ్యాట్‌కు తాకిందని భావించిన ఇషాన్ అంపైర్ ఎలాంటి ప్రకటన చేయకపోయినా ఔటయ్యానని అనుకుని పెవిలియన్ బాట



పట్టాడు. రీ ప్లేలో బంతి బ్యాట్‌కు కానీ శరీరానికి కానీ తగల్లేదని తేలింది. దీంతో ఇషాన్‌పై ఎస్ఆర్‌హెచ్ అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

అప్పటికే హెడ్ ఔటై కష్టాల్లో ఉన్నామని తెలిసి కూడా ఇషాన్‌కు ఇంత నిర్లక్ష్యమా అని ఒమండిపడుతున్నారు. వరుస పరాజయాలతో సతమతమవుతున్నా ఇషాన్‌కు ఏ మాత్రం పట్ట లేదని దుయ్యబడుతున్నారు. రూ. 15.25 కోట్లు పెట్టి కొనుక్కుంటే ఇలాగేనా చేసేదని దుమ్మెత్తిపోస్తున్నారు.

కాగా, ఈ సీజన్‌లో ఇషాన్ తన తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సెంచరీ చేశాడు. అప్పుడు సన్‌రైజర్స్ అభిమానులు ఇషాన్‌ను ఆహా ఓహో అంటూ ఆకాశానికెత్తారు. ఆ మ్యాచ్ తర్వాత ఇషాన్ వరుసగా 7 మ్యాచ్‌ల్లో విఫలమై అభిమానులను నిరాశలో ముంచెత్తాడు.

సరిగ్గా ఆడకపోతే ఫామ్‌లో లేదని భావించిన ఫ్యాన్స్, ఔట్ కాకపోయినా ఔటయ్యానని తనకు తానే ప్రకటించుకోవడంపై ఫైరవుతున్నారు. ముంబై ఇండియన్స్ నుంచి వచ్చాడు. ఆ ఫ్రాంచైజీకి అమ్ముడుపోయాడంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఈ సీజన్‌లోనే ముంబైతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇషాన్ ఆ జట్టు ఓనర్ నీతా అంబానీతో చనువుగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ఇలా చేసినందుకు నీతా మేడం ఇషాన్‌కు రిలయన్స్ మార్ట్ నుండి సరుకులు పంపుతుందని జోక్ చేస్తున్నారు. ఇషాన్ ఐపీఎల్ కెరీర్ ఆరంభం నుంచి ముంబై ఇండియన్స్‌లోనే కొనసాగిన విషయం తెలిసిందే.

## జింబాబ్వే సంచలన విజయం



స్పోర్ట్స్ న్యూస్,24 ఏప్రిల్ ({DF 24):బంగ్లాదేశ్ పర్యటనలో ఉన్న జింబాబ్వే.. ఆతిథ్య జట్టుకు అనూహ్య షాకిచ్చింది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా సిల్హెట్ వేదికగా బుధవారం ముగిసిన తొలి టెస్టులో జింబాబ్వే.. 3 వికెట్ల తేడాతో సంచలన విజయం నమోదుచేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి ఛేదించిన జింబాబ్వేకు 2021 తర్వాత టెస్టులలో ఇదే తొలి గెలుపు. ఛేదనలో ఓపెనర్లు బెన్నెట్ (54), బెన్ కరన్ (44) తొలి వికెట్‌కు 95 పరుగులు జోడించి ఆ జట్టు విజయానికి బలమైన పునాది వేశారు. అయితే మెహిది హసన్ మిరాజ్ స్పిన్ మాయ (5/50)తో జింబాబ్వే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కానీ వెస్లీ (19 నాటౌట్), రిచర్డ్ ఎంగర్వ (4 నాటౌట్) మరో వికెట్ పడకుండా పర్యాటక జట్టు విజయాన్ని ఖాయం చేశారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 191 పరుగులకు ఆలౌట్ అవగా జింబాబ్వే 273 రన్స్ చేసింది. బదులుగా బంగ్లాదేశ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 255 రన్స్ చేసి జింబాబ్వే ఎదుట 174 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. ఈ మ్యాచ్‌లో 9 వికెట్లు తీసిన జింబాబ్వే బౌలర్ ముజర్‌బనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## బీసీసీఐ కీలక నిర్ణయం

స్పోర్ట్స్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రశాంతమైన పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులోనూ పాకిస్తాన్ క్రికెట్ జట్టు తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోమని పునరుద్ఘాటించింది. ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటిస్తూ.. ముష్కరుల చర్యను తీవ్రంగా ఖండించింది.

**పాకిస్తాన్‌తో ఇకపై కూడా..**

బీసీసీఐ తరపున కార్యదర్శి దేవజిత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ మేరకు తమ స్పందన తెలియజేశారు. రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. “బాధిత కుటుంబాలకు మా మద్దతు. ఉగ్రవాదుల చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

ప్రభుత్వ నిర్ణయానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం. పాకిస్తాన్‌తో ఇకపై కూడా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోము. ప్రభుత్వం చెప్పినట్లే నడుచుకుంటాం. పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడే అంశం గురించి సమీప భవిష్యత్తులో కనీసం చర్చ కూడా ఉండదు.

అయితే, ఐసీసీ ఈవెంట్లలో మాత్రం నిబంధనలకు అనుగుణంగా పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది. ప్రస్తుత పరిస్థితులను ఐసీసీ కూడా నిశితంగా గమనిస్తోంది” అని స్పోర్ట్స్‌తక్‌తో పేర్కొన్నారు.

**మాటలకు అందని విషాదం**

ఇక బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ.. “పహల్గామ్‌లో జరిగిన పాశవిక ఉగ్రదాడి కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి.

బీసీసీఐ తరపున ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో వారంతా ధైర్యం కోల్పోకుండా ఉండాలని ప్రార్థిస్తున్నాం.

వారి జీవితాల్లో చోటు చేసుకున్న ఈ విషాదాన్ని వర్ణించేందుకు మాటలు సరిపోవడం లేదు. మనమంతా వారికి అండగా ఉండాల్సిన సమయం ఇది” అని పేర్కొన్నారు.

**బాధితులకు నివాళి**

కాగా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో



ఐపీఎల్-2025లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్- ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా బీసీసీఐ బాధితులకు నివాళి అర్పించింది. ఆటగాళ్లంతా నిమిషం పాటు మౌనం పాటించారు. అదే విధంగా చీర్‌లీడర్స్ ప్రదర్శనలు లేకుండా చూసుకున్నారు. బాణసంచా కూడా కాల్చలేదు.


**చివరగా 2008లో**

ఇదిలా ఉంటే.. భారత జట్టు చివరగా 2008లో పాకిస్తాన్‌లో పర్యటించింది. అదే విధంగా పాక్ జట్టు 2012-13లో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడేందుకు భారత్‌కు వచ్చింది. ఆ తర్వాత ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2023 ఆడేందుకు పాక్ జట్టు భారత పర్యటనకు రాగా.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియా మాత్రం అక్కడకు వెళ్లలేదు.

భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ ఈ మేరకు నిర్ణయం తీసుకోగా.. ఐసీసీ జోక్యంతో తటస్థ వేదికైన దుబాయ్‌లో రోహిత్ సేన తమ మ్యాచ్‌లు ఆడింది. ఈ మెగా టోర్నీలో భారత్ విజేతగా నిలవగా.. ఆతిథ్య పాక్ జట్టు ఒక్క విజయం లేకుండానే నిష్క్రమించింది.

కాగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గల బైసారన్ ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి దిగారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన ఈ ప్రదేశాన్ని చూసేందుకు వచ్చిన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి.. 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారు.

## యువ బాక్సర్ల జోరు



ఏషియన్ అండర్-15, 17 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో యువ భారత బాక్సర్లు జోరు కొనసాగిస్తున్నారు. బుధవారం జరిగిన పురుషుల అండర్-15 క్వార్టర్స్‌లోని వివిధ కేటగిరీల్లో గెలిచిన ఐదుగురితో పాటు ఒక మహిళా బాక్సర్ సెమీస్‌కు ప్రవేశించింది. పురుషుల విభాగంలో రుద్రాక్ష్ సింగ్ (46 కిలోలు), సంచిత్ జయాని (49 కి.), ప్రీక్షిత్ (40 కి.), హర్సిల్ (37 కి.), సంస్కార్ వినోద్ (35 కి.) తమ ప్రత్యర్థులను మట్టికరిపించి సెమీస్‌కు చేరారు. మహిళల 43 కిలోల విభాగంలో మిల్కీ.. 5-0తో యెల్దన (కజకిస్థాన్)ను చిత్తు చేసింది.

## ఆందోళన పడాల్సిన అవసరం లేదు



స్పోర్ట్స్ న్యూస్,24 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్-18లో ఘోరంగా విఫలమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఆటతీరుపై ఆందోళన పడాల్సిన అవసరమేమీ లేదంటున్నాడు సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్. ఈ సీజన్‌లో ఆడిన 8 మ్యాచ్‌లకు గాను ఆరింట్లో ఓడిన చెన్నై రెండింట్లో మాత్రమే విజయం సాధించింది. ప్రస్తుతం ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి అనధికారికంగా నిష్క్రమించినట్టే. ఈ నేపథ్యంలో విశ్వనాథన్ మాట్లాడుతూ.. ‘ఈ సీజన్‌లో మేం ఆశించినస్థాయిలో రాణించలేకపోయాం. రాబోయే మ్యాచ్‌లలో మేం మెరుగ్గా రాణిస్తాం. వరుసగా మ్యాచ్‌లు ఓడిపోవడంతో ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదు. ఇది జస్ట్ ఒక గేమ్’ అని అన్నాడు.

# డిఫరెంట్ " దర్శకునికి , హీరోకి దర్శకేంద్రుని అభినందనలు



మూవీ న్యూస్.24ఏప్రిల్ (క్రాంతి న్యూస్):ఒక తెలుగు దర్శకుడు మొట్టమొదటిగా హాలీవుడ్ చిత్రం తీయడం గొప్ప సాహసం.ఆ చిత్రం విజయవంతం కావడం అద్భుతం.ఈ కొత్త ప్రక్రియకు తన శిష్యుడు, ఆత్మీయ అనుచరుడు అయినటువంటి ఉదయభాస్కర్ రూపశిల్పి కావడం తనకు సంతోషము గాను ఒకింత గర్వముగాను ఉన్నదని "డిఫరెంట్" చిత్రం "ఘన విజయం " సందర్భంగా దర్శకేంద్రుడు కె. రాఘవేంద్ర రావు డిఫరెంట్ చిత్ర దర్శకుడు ఉదయభాస్కర్ ని ప్రశంసించారు . హీరో న్యాష్ జి.ఎన్ కు ఉజ్వల భవిష్యత్తు కలగాలని దీవించారు. తొలిసారిగా ఆంగ్ల చిత్రం నిర్మించిన నిర్మాత శంకర్ రావు అనేకమంది నిర్మాతలకు " మార్గదర్శి "" కాగలడని ఆయన కొనియాడారు.

**" రెండో వారంలోకి " దూసుకెళుతున్న " డిఫరెంట్ "**

కార్పొరేట్ ప్రేక్షకుల నాడి తెలుసు సు కున్న నిర్మాత శంకర్ రావు థియేటర్స్ సంఖ్య పెంచి డిఫరెంట్ చిత్రం ప్రదర్శన మరో వారం పొడిగించారు.ఈ విధంగా థియేటర్స్ యాజమాన్యం తో ఒప్పందం కుదుర్చు కున్నారు.

# దర్శకుడికి ఖరీదైన బహుమతి ఇచ్చిన నాని.. ?



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్వయంకృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. చూడటానికి పక్కింటి అబ్బాయిలా కనిపించే నాని ఎక్కువగా ఫ్యామిలీ ఆడియన్స్‌ని అలరిస్తూ స్టార్ హీరోగా ఎదిగాడు. సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా ప్రేక్షకులకి విభిన్నమైన సినిమాలని అందించాలని ఎప్పుడు తాపత్రయపడుతుంటారు. ఇక ఇప్పుడు నాని మాస్ హీరోగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడని అనిపిస్తుంది. హిట్ 3, ది ప్యారడైజ్ అనే చిత్రాలతో నాని ప్రేక్షకులకి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నట్టు తెలుస్తుంది

నాని నటించిన హిట్ 3 మూవీ మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సినిమాలో అర్జున్ సర్కార్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. గతంలో ఎప్పుడు కనిపించని పాత్రలో కనిపించి అలరించబోతున్నట్టు తెలుస్తుంది. ఇక నాని హీరోగానే కాకుండా అటు నిర్మాతగానూ సక్సెస్ అవుతున్నారు. కొత్త వాళ్లని పరిచయం చేస్తూ మంచి హిట్స్ కూడా అందిపుచ్చుకుంటున్నారు. ఇటీవల తన సొంత బ్యానర్ పై కోర్టు అనే చిన్న చిత్రాన్ని నిర్మించారు నాని. చిన్న సినిమాగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. ఈ సినిమాతోనే రామ్ జగదీష్ అనే మరో కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు.కోర్టు చిత్రంలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించగా, ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. ప్రస్తుతం ఓటీటీలో కూడా ఈ మూవీ స్ట్రీమ్ అవుతుండగా, ఇందులోను మంచి రెస్పాన్స్ వస్తుంది. అయితే కోర్టు మూవీ మంచి విజయం సాధించిన నేపథ్యంలో చిత్ర నిర్మాత నాని దర్శకుడికి ఖరీదైన కారుని బహుమతిగా ఇచ్చారట. నాని ఈ మధ్య కాలంలో చాలా ఇంటర్వ్యూలలో పాల్గొన్నా కూడా ఎక్కడా ఈ విషయాన్ని రివీల్ చేయలేదు. కోర్టు డైరెక్టర్ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని రివీల్ చేసాడు. నాని చేతుల మీదుగా కారు బహుమతిగా తీసుకోవడం పెద్ద అచీవ్ మెంట్ అని చెప్పిన ఆ దర్శకుడు..ఈ విషయాన్ని ఆనందంగా అందరికీ చెప్పుకోవాలని ఉందని.. కానీ గిఫ్ట్ ఇచ్చి ఇలా బయటకు చెప్పుకోవడం నానికి ఇష్టం లేదని.. అందుకే ఎవరికీ చెప్పలేదని పేర్కొన్నారు.




# ఓటీటీలోకి వచ్చేసిన మోహన్ లాల్ 'ఎల్2 ఎంపురాన్'..

మలయాళం నుంచి వచ్చి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సాధించిన మోహన్ లాల్ 'ఎల్ 2: ఎంపురాన్' తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమాలో మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. రీసెంట్‌గా ఈ చిత్రం రూ.250 కోట్లకు పైగా వసూళ్లను కూడా రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్ లో నేటి నుంచి ఈ చిత్రం తెలుగుతో పాటు మలయాళం, కన్నడ, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# పహల్గాం ఉగ్రదాడి: 'అబీర్ గులాల్' సినిమా భారత్‌లో బ్యాన్

పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన సినిమా 'అబీర్ గులాల్' . వాణీ కపూర్ హీరోయిన్. పాకిస్థాన్ నటుడి సినిమా కావడంతో.. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట వ్యతిరేకత మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో ఈ సినిమాని బ్యాన్ చేస్తున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. మే 9న విడుదల చేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే.



# నేను పాకిస్థానీని కాదు.. ప్రభాస్ హీరోయిన్ పోస్ట్



కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని యావద్భారతం ఖండించింది. ఈ దాడి నేపథ్యంలో దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోన్న విషయం తెలిసిందే. అయితే పాకిస్థాన్ నటీనటులు మన సినిమాల్లో నటించడానికి వీల్లేదంటూ నెట్టింట పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. దీంతో ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో హీరోయిన్ ఇమాన్వీ ఎస్మాయిల్ ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారారు. ఆమె పాకిస్థానీ అంటూ.. ఆమెను తీసుకోవద్దంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ విషయంపై ఇమాన్వీ క్లారిటీ ఇచ్చారు. తాను పాకిస్థానీ నటిని కాదని స్పష్టంచేస్తూ పోస్ట్ పెట్టారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు."నాకు, నా కుటుంబానికి సంబంధించిన కొన్ని తప్పుడు వార్తలు నెట్టింట ప్రచారం అవుతున్నాయి. నేను పాకిస్థానీని కాదు. నాకు, నా కుటుంబంలోని ఎవరికీ ఆ దేశంతో సంబంధాలు లేవు. నాపై ద్వేషాన్ని కలిగించాలనే ఏకైక ఉద్దేశంతో ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తున్నారు. కొన్ని పేరున్న వార్తా సంస్థలు కూడా నా విషయంలో కనీస పరిశోధనలు చేయకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయి" అని పేర్కొన్నారు.

"నేను భారత అమెరికన్‌ని అని గర్వంగా చెబుతాను. హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లిష్ మాట్లాడగలను. లాస్ ఏంజెలెస్‌లో పుట్టాను. నా తల్లిదండ్రులు అమెరికాకు వలసవెళ్లి.. అక్కడి పౌరులుగా మారారు. నేను చదివింది కూడా అక్కడే. చదువు పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డ్యాన్సర్‌గా కెరీర్‌ను ప్రారంభించాను. ఈ రంగంలో ఎంతోకాలం కొనసాగిన తర్వాత భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పనిచేసే అవకాశాలను అందుకున్నాను. ఈ విషయంలో ఎంతో ఆనందంగా ఉన్నాను. సినిమా నా జీవితంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. భారతీయత, భారత సంస్కృతి నా రక్తంలోనే ఉంది. సోషల్ మీడియాను మంచి కోసం ఉపయోగించండి" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఉగ్రదాడి ఘటన దారుణమని మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.తన డ్యాన్స్, స్టైల్‌తో సోషల్ మీడియాలో ఎంతోమంది ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారు ఇమాన్వీ. దీంతో ప్రభాస్- హను రాఘవపూడి కాంబోలో రానున్న సినిమాలో అవకాశాన్ని అందుకున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమంలోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com